RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -32 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 20 జనవరి 2026

# ఆ దాడులు నేరస్థులు చేసినవే

**హిందువులపై దాడులు.. స్పందించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం**

వాటిలో మతపరమైన ఉద్దేశాలు లేవంటూ ప్రకటన

చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగినవారు చేసినవేనన్న బంగ్లాదేశ్

645 ఘఘటనల్లో 71 మతపరమైనవని వెల్లడి

50 ఘటనలపై కేసు నమోదు చేసినట్లు వెల్లడి






# మిథున్‌రెడ్డికి ఈడీ నోటీసులు

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడుగా ఉన్న మిథున్‌రెడ్డి

23న విచారణకు రావాలని మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చిన ఈడీ

రెండు రోజుల క్రితం వైసీపీ మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి నోటీసులు ఇచ్చిన వైనం

## వాణిజ్య బంధం బలోపేతానికి

# సహకరించండి

**జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబు**



జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పోరా సమావేశంలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు

ఎన్నికల విజయంలో ఎన్నార్టీలు, జనసేన, బీజేపీల పాత్ర కీలకమని వెల్లడి

టెక్నాలజీ, యువతకు ప్రాధాన్యమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ

ఆర్సెలర్ మిట్టల్, గూగుల్, ఏఎం గ్రీన్ వంటి భారీ పెట్టుబడులు సాధించామని వెల్లడి

**జ్యూరిచ్‌జనవరి 19 ఆంధ్ర ప్రగతి**

స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యూరిచ్‌లో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మిస్తున్నామని, రాబోయే రోజుల్లో రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులతో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు ప్రభావం చూపగల కమ్యూనిటీగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఒకప్పుడు నేను దావోస్‌కు వచ్చినప్పుడు భారతీయులే తక్కువగా ఉండేవారు, తెలుగువారు అసలు కనిపించేవారు కాదు. కానీ ఇప్పుడు ఇక్కడ 20 దేశాల నుంచి వచ్చిన తెలుగువారిని చూస్తుంటే విజయవాడలో ఉన్నామా,మిగతా 2లో...

# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్

విమానాశ్రయానికి వెళ్లి స్వయంగా స్వాగతించిన ప్రధాని మోదీ

భారతీయ సంప్రదాయ ఉయ్యాలతో పాటు ప్రత్యేక కానుకల బహూకరణ

"నా సోదరుడు" అంటూ సోషల్ మీడియాలో ప్రధాని మోదీ పోస్ట్

ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు

న్యూఢిల్లీ**జనవరి 19 ఆంధ్ర ప్రగతి**



భారత పర్యటనకు వచ్చిన యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఘన స్వాగతం పలికారు. ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి, ఢిల్లీ విమానాశ్రయానికి స్వయంగా వెళ్లి ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రయాణించడం వారి మధ్య ఉన్న బలమైన స్నేహబంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా లోక్ కల్యాణ్ మార్గ్‌లోని మిగతా 2లో...

# ట్రంప్‌తో ఢీ అంటే ఢీ

**యూఎస్ ఉత్పత్తులపై రూ.10 లక్షల కోట్ల టారిఫ్‌లు**

**యూఎస్‌కు యూరప్ ప్రతీకార దెబ్బ..!-ఒక్క తాటిపైకి 27 దేశాలు**




**న్యూయార్క్:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ టారిఫ్ ఉన్మాదాన్ని ఎదుర్కోవడానికి యూరోపియన్ దేశాలు ముల్లును ముల్లుతోనే తీయాలనే పద్ధతిని ఎంచుకున్నాయి. యూరప్ దేశాల (ఈయూ)పై ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10 శాతం పన్ను విధిస్తానన్నమిగతా 2లో...

# ఫిరాయింపుల కేసులో స్పీకర్‌కు సుప్రీం నోటీసులు

**బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లతో బీజేపీ పిటిషన్ జత**

**మార్చి 9న విచారణ**

న్యూఢిల్లీ**జనవరి 19 ఆంధ్ర ప్రగతి**



పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్ పై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కారు గుర్తుపై గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించారని,మిగతా 2లో...

# "ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?


## : మంత్రి నారా లోకేశ్

జ్యూరిచ్ లో తెలుగు డయాస్పారా సమావేశం

సీఎం చంద్రబాబుతో పాటు పాల్గొన్న మంత్రి నారా లోకేశ్

ఏపీకి రావొద్దని ఏడుపుగొట్టు టీం కంపెనీలకు ఈమెయిల్స్ పెడుతోందని విమర్శలు

అర్థమైందా రాజా అంటూ పరోక్ష వ్యాఖ్యలు



**జ్యూరిచ్‌జజనవరి 19 ఆంధ్ర ప్రగతి**

"ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెట్టడానికి వస్తారా? అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ప్రశ్నించారు. పెట్టుబడుల కోసం తాము ప్రయత్నిస్తుంటే, ఏపీకి రావొద్దని ఆ 'ఏడుపుగొట్టు టీం' కంపెనీలకు ఈ-మెయిల్స్ పెడుతోందనిమిగతా 2లో...

# నేతన్నలకు ప్రభుత్వం శుభవార్త

థ్రిఫ్ట్ నిధులు విడుదల చేసినట్లు మంత్రి సవిత వెల్లడి



# కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం

8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే

కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం



## సమ్మక్క-సారలమ్మ

# ప్రాకారాల ఆవిష్కరణ

**మేడారంలో మొక్కులు చెల్లించిన ముఖ్యమంత్రి**

వరంగల్ **జనవరి 19 ఆంధ్ర ప్రగతి**



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ గద్దెలతో పాటు ప్రాకారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఉదయం 6.57 గంటలకు మేడారం ప్రాకారానికి సీఎం మంత్రులు, తన కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. వారికి ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయ వాయిద్యాలతో పాటు గుస్సాడి నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క-సారలమ్మ గడి పూజారులు.. సీఎం, మంత్రులను గద్దెల వద్దకు ఆహ్వానించారు. తొలుత రూ.101 కోట్లతో నిర్మించిన మేడారం గద్దెలు, నూతన ప్రాకారం పునరుద్ధరణ పైలాన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సీఎం, తన మనువడితోపాటు

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా

# నితిన్ నబీన్ ఏకగ్రీవం



ఉదయం పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నబీన్

జేపీ నడ్డా పదవీ కాలం ముగియడంతో అనివార్యమైన ఎన్నిక

గత ఏడాది డిసెంబర్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం

న్యూఢిల్లీ **జనవరి 19 ఆంధ్ర ప్రగతి**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా మిగతా 2లో...

# కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కేటీఆర్ లేఖ

**సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష**

**పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం**

**8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే**

**కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం**

హైదరాబాద్, **జనవరి 19 ఆంధ్ర ప్రగతి**
సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ÷ళ్లైను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ÷ూష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# "ఏపీలో ఉన్న టీం 11' ముఖం చూసి ఎవరైనా పెట్టుబడులు పెడతారా?

**(మొదటి పేజీ తరువాయి)**
ఆరోపించారు. కోడికత్తి, బాబాయి హత్య, ప్రజాధనంతో ప్యాలెస్ కట్టుకున్న క్రెడిట్ మాత్రమే వారికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు స్విట్జర్లాండ్ వెళ్లిన ఆయన, జ్యూరిచ్ లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన యూరప్ తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, పరోక్ష విమర్శలు గుప్పించారు.
"ఏపీలో టీం 11 ఉంది. అర్థమైందా రాజా? అదో ఏడుపుగొట్టు టీం. పెట్టుబడులు తీసుకువస్తామంటే ఏడుస్తారు. పెట్టుబడుల కోసం సింగపూర్ కు వెళితే.. ఏపీకి రావద్దని ఆ ఏడుపుగొట్టు టీం ఈ-మెయిల్స్ పెట్టే పరిస్థితి. కొన్ని కంపెనీలను కలిస్తే ఏపీకి రావొద్దంటూ వారికి కూడా ఈ-మెయిల్స్ పెడుతున్నారు. సీఎం చంద్రబాబు గారిని చూసి సదరు కంపెనీలు వస్తే మాత్రం క్రెడిట్ తీసుకోవాలనుకుంటారు. మళ్లీ క్రెడిట్ చోరీ అంటారు. టీం 11 ముఖం చూసి ఎవరైనా రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి వస్తారా? కోడికత్తికి వారికి క్రెడిట్ ఇవ్వాలి. బాబాయిని లేపేసిన క్రెడిట్ ఇవ్వాలి. చెల్లినీ, తల్లినీ గెంటేసిన క్రెడిట్ ఇవ్వాలి. రూ.700 కోట్ల ప్రజాధనంతో విశాఖలో ప్యాలస్ కట్టుకున్న క్రెడిట్ ఏడుపుగొట్టు టీంకి ఇవ్వాలి" అంటూ లోకేశ్ సెటైర్ల వర్షం కురిపించారు.గత 18 నెలల్లో ప్రజా ప్రభుత్వం రూ.23.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకుందని, దీని ద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయని లోకేశ్ తెలిపారు. దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25.3 శాతం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే రావడం గర్వకారణమని, పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ఇప్పుడు నంబర్ 1 స్థానంలో ఉందని అన్నారు.తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడి, ఢిల్లీని సైతం దద్దరిల్లేలా చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఆయన తెలుగుదేశం పార్టీని స్థాపించడం వల్లే తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలకు అభివృద్ధిని జోడించి రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని లోకేశ్ అన్నారు. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు నేడు ఏపీ వైపు చూస్తున్నాయంటే దానికి కారణం 'బ్రాండ్ సీబీఎన్' అని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబుకు ఉన్న విజన్ కారణంగా ఆయన్ను ఏ విషయంలో అయినా గుడ్డిగా అనుసరించవచ్చని లోకేశ్ అన్నారు. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా కొందరు విమర్శిస్తారని, కానీ భవిష్యత్తులో అవే అభివృద్ధి ఫలాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు జీపీఎస్ లాంటివారని, ఆయన నాయకత్వంలో తామంతా ఒక యంగ్ టీంగా ఎటువంటి ఈగోలు లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. ఆయన విజన్ సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు.
'బ్రాండ్ సీబీఎన్', 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' వల్లే కంపెనీలు ఏపీకి క్యూ కడుతున్నాయని వివరించారు. గుజరాత్, ఒడిశా మాదిరిగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా ముఖ్యమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్షించారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగుతున్నాయని, డీఎస్సీ పూర్తి చేయడం, కానిస్టేబుల్ ఉద్యోగాలు కల్పించడం వంటి హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు.ఒకే రాజధాని అమరావతి, అభివృద్ధి వికేంద్రీకరణ తమ ప్రభుత్వ అజెండా అని స్పష్టం చేశారు. చిత్తూరు-కడపను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా, కర్నూలును రెన్యువబుల్ ఎనర్జీ హబ్‌గా, ఉత్తరాంధ్రను ఫార్మా, ఐటీ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని లేదా తాము పనిచేస్తున్న కంపెనీలను ఏపీకి తీసుకురావాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి టీజీ భరత్, ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు డా. వేమూరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య బంధం బలోపేతానికి సహకరించండి

**(మొదటి పేజీ తరువాయి)**
తిరుపతిలో ఉన్నామా అనేంత సంతోషంగా ఉంది" అని అన్నారు. విదేశాల్లో ఉన్నా మన సంప్రదాయాలను పాటిస్తున్నారని, కోడిపందాలు తప్ప సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్నారని ప్రశంసించారు. తాను గతంలో విజన్ 2020, ఐటీ గురించి మాట్లాడినప్పుడు విమర్శలు వచ్చాయని, కానీ ఆనాటి నిర్ణయాల వల్లే నేడు తెలుగువారు 195 దేశాలకు వెళ్లగలిగారని గుర్తుచేశారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీల పాత్ర అద్భుతమని కొనియాడారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే సదుద్దేశంతో పవన్ కల్యాణ్, బీజేపీ కలిసి వచ్చాయని తెలిపారు. "రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురావాలని కోరగానే, ఎన్నార్టీలు ఆలోచించకుండా తరలివచ్చి కూటమి కోసం పనిచేశారు. కొందరు కార్యకర్తలతో సమానంగా కేసులు కూడా ఎదుర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, మీ అందరి సహకారంతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయం సాధించాం," అని చంద్రబాబు వివరించారు.
విధ్వంసమైన రాష్ట్రాన్ని 18 నెలల కాలంలోనే తిరిగి గాడిన పెట్టామని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో బ్రాండ్‌ను పునరుద్ధరించామని చెప్పారు. అభివృద్ధి విషయంలో మంత్రులతో తాను పోటీ పడుతూ పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించామన్నారు. ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తోందని, ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్లతో కాకినాడలో గ్రీన్ అమోనియా ప్లాంట్ ఏర్పాటు చేస్తోందని వెల్లడించారు. దేశంలోకి వచ్చిన అతిపెద్ద పెట్టుబడి గూగుల్ రూపంలో ఏపీకే వచ్చిందన్నారు.
యువతను ప్రోత్సహించడంలో భాగంగానే లోకేష్, రామ్మోహన్‌నాయుడు, టీజీ భరత్ వంటి వారికి పదవులు ఇచ్చామని తెలిపారు. రామ్మోహన్‌నాయుడు కేంద్రంలోనే అత్యంత పిన్నవయస్కుడైన కేబినెట్ మంత్రి కావడం గర్వకారణమన్నారు. "పదవులు వస్తే గ్లామరే కాదు, రాళ్లు కూడా పడతాయి. సవాళ్లను ఎదుర్కోవడం యువత నేర్చుకోవాలి" అని హితవు పలికారు.
టెక్నాలజీ ప్రాధాన్యతను వివరిస్తూ లైచెన్ స్టెయిన్ అనే చిన్న దేశం టెక్నాలజీతోనే సంపన్న దేశంగా మారిందని, అందుకే తాము కూడా క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నామని తెలిపారు. డ్రోన్ ఆపరేషన్లకు అనుమతులు వేగవంతం చేసే బాధ్యతను కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు తీసుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా, ప్రకృతి సేద్యం, నీటి భద్రత వంటి రంగాలపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## ఫిరాయింపుల కేసులో స్పీకర్‌కు సుప్రీం నోటీసులు

**(మొదటి పేజీ తరువాయి)** వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ నేతలు కేటీఆర్, పాడి కౌశిక్ రెడ్డితో సహా పలువురు గతేడాదిజనవరిలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ తరువాత వాదనలు జరుగుతుండగానే మార్చి 18న బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పెషల్ లీవ్ పిటిషన్(సివిల్) దాఖలు చేశారు. ఇందులో దానం నాగేందర్ ని ప్రతివాదిగా చేర్చారు. ఈ అన్నీ పిటిషన్లపై గతంలో సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపి గత జులై 31 వరకు ఫిరాయింపులపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించారు. అయితేడ స్పీకర్ కార్యాలయం ఈ మూడు నెలల కాలం ముగించే సమయానికి మరింత సమయం కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది.మరోవైపు బీఆర్‌ఎస్ నేతలు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్ సుప్రీం ధర్మాసనం విచారణ జరిపి నాలుగు వారాల సమయం ఇస్తూ, రెండు వారాల్లో ఫిరాయింపులపై పురోగతిపై అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. ఇదిలా ఉండగాడ గత సీజేఐ బెంచ్ ఆదేశాలను పాటించని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని ఆలేటి ఈనెల 11న సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారంలో పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటోన్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వివరాలను పొందుపరిచారు. తాజాగా దానం నాగేందర్ మీడియాలో చేసిన వ్యాఖ్యలను ఈ పిటిషన్‌లో ప్రస్తావించారు.తాను ఇంకా కాంగ్రెస్‌లోనే ఉన్నానని దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలను ఇందులో జోడించారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ఆలేటి తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సుప్రీం ఆదేశాలు పాటించని స్పీకర్ పై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై జస్టిస్ ఏజీ మసీహ్ స్పందిస్తూ ఇతరులు (బీఆర్‌ఎస్) దాఖలు చేసిన పిటిషన్లతో ఈ ధిక్కరణ పిటిషన్ ను ట్యాగ్(జత) చేస్తున్నట్లు తెలిపారు. అలాగే స్పీకర్ కు నోటీసులు జారీ చేసింది. కాగా, ఈ పిటిషన్ పై మరోసారి మార్చి 9న విచారణ జరిపే అవకాశం ఉన్నట్లు సుప్రీంకోర్టు రిజిస్ట్రీ కేసుల జాబితాలో చేర్చింది.

## నేతన్నలకు ప్రభుత్వం శుభవార్త

**థ్రిఫ్ట్ నిధులు విడుదల**

**చేసినట్లు మంత్రి సవిత వెల్లడి**

అమరావతి,**జనవరి 19 ఆంధ్ర ప్రగతి**
ఏపీలో నేతన్నలకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. చేనేతలకు సంబంధించి త్రిఫ్ట్ ఫండ్ నిధులను విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఏపీ మంత్రి సవిత మీడియాకు వెల్లడించారు. 2025-26కు సంబంధించి మొదటి విడత నిధులను విడుదల చేశామని పేర్కొన్నారు. 133 చేనేత సహకార సంఘాల బ్యాంకు ఖాతాల్లో రూ.1.67 కోట్లు జమ చేశామని వెల్లడించారు. నిధుల విడుదలతో 5,726 నేతన్నలకు లబ్ది చేకూరనుందని చెప్పుకొచ్చారు.సంక్రాంతి ముందు రూ.5 కోట్ల ఆప్కో బకాయిలు చెల్లించామని మంత్రి సవిత ప్రస్తావించారు. డిసెంబరులో రూ.2.42 కోట్ల బకాయిలను ఆప్కో చెల్లించిందని గుర్తుచేశారు. రెండు నెలల వ్యవధిలో రూ.9 కోట్లకు పైగా నేతన్నలకు అందజేశామని వివరించారు. చేనేత రంగ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా త్రిఫ్ట్ ఫండ్ నిధుల విడుదలపై కూటమి ప్రభుత్వానికి, మంత్రి సవితకు చేనేత సహకార సంఘ ప్రతినిధులు, నేతన్నలు ధన్యవాదాలు తెలిపారు.

## బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఏకగ్రీవం

**(మొదటి పేజీ తరువాయి)**
ప్రమాణ స్వీకారం చేయనున్నారు. నితిన్ నబీన్ ప్రస్తుతం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఈ ఎన్నిక జరిగింది.నితిన్ నబీన్ (46) బీహార్ రాష్ట్రానికి చెందినవారు. ఆయనను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత ఏడాది డిసెంబర్‌లో బీజేపీ ప్రకటించింది. ఆయనను పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వెలువడ్డాయి. నబీన్‌కు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నబిన్ నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# మిథున్‌రెడ్డికి ఈడీ నోటీసులు

**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడుగా ఉన్న మిథున్‌రెడ్డి**

**23న విచారణకు రావాలని మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చిన ఈడీ**

అమరావతి,**జనవరి 19 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ క్రమంలోనే వైసీపీ మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ఇదివరకే నోటీసులు జారీ చేసిన ఈడీ, తాజాగా ఆ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి సైతం నోటీసులు జారీ చేసింది. ఈ నెల 23న విచారణకు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొంది.ఇదివరకే ఈ కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డిని సిట్ అరెస్టు చేయగా, రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా కొంతకాలం ఉన్నారు. అనంతరం కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన విడుదలయ్యారు. వైసీపీ మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని 22వ తేదీన విచారణకు రావాలని కోరిన ఈడీ, ఆ మరుసటి రోజే మిథున్ రెడ్డి విచారణకు హాజరుకావాలని ఆదేశించింది.

# ఆ దాడులు నేరస్థులు చేసినవే

**హిందువులపై దాడులు.. స్పందించిన బంగ్లాదేశ్ ప్రభుత్వం**

న్యూఢిల్లీ **జనవరి 19 ఆంధ్ర ప్రగతి**
తమ దేశంలో హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం స్పందించింది. తమ దేశంలో మైనారిటీలకు సంబంధించిన ఘటనల్లో చాలా వరకు నేరపూరిత స్వభావం కలిగిన వ్యక్తులు చేసినవేనని, వాటిలో మతపరమైన ఉద్దేశాలు లేవని తెలిపింది. మైనారిటీలకు సంబంధించి గత ఏడాది 645 ఘటనలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆ దేశ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ కార్యాలయం వివరాలు వెల్లడించింది.వాటిలో 71 ఘటనల్లో మతపరమైన కోణాలు ఉన్నట్లు పేర్కొంది. ఆలయాలపై దాడులకు సంబంధించి 38 ఘటనలు నమోదైనట్లు తెలిపింది. ఆ 71 ఘటనలకు సంబంధించి 50 అంశాల్లో పోలీసులు కేసు నమోదు చేసినట్లు వెల్లడించింది. మిగిలిన 21 ఘటనలపై తగిన చర్యలు తీసుకున్నామని పేర్కొంది. నేరం ఏదైనా తీవ్రంగానే పరిగణిస్తున్నామని బంగ్లాదేశ్ స్పష్టం చేసింది.మరోవైపు, ఈ ప్రకటనను బంగ్లాదేశ్ హిందూ, బుద్ధిస్ట్, క్రిస్టియన్ యూనిటీ కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది. ఇలాంటి ప్రకటనలు నేరస్థులను ప్రోత్సహించి, వారికి శిక్షపడదనే భావనను కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేసింది. గత మూడు వారాల వ్యవధిలోనే 10 మందికి పైగా హిందువులు బంగ్లాదేశ్‌లో హత్యకు గురయ్యారు. దీంతో అక్కడి హిందువులు, ఇతర మైనారిటీల భద్రతపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ దాడులపై చర్యలు తీసుకోవాలని బంగ్లాదేశ్‌పై ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

## సమ్మక్క-సారలమ్మ ప్రాకారాల ఆవిష్కరణ

తన ఎత్తు (82 కిలోలు) బంగారాన్ని (బెల్లం) వీరవనితలకు మొక్కులుగా సమర్పించారు. సమ్మక్క గద్దెల వద్దకు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులకు మంత్రి సీతక్క నుదుట తిలకందిద్దారు. అనంతరం సీఎం దంపతులు సమ్మక్కకు సారెను సమర్పించారు. ఈ సందర్భంగా సమ్మక్క పూజారులు సీఎం దంపతులు, కుటుంబ సభ్యులు, మంత్రులకు కంకణాలు కట్టారు.అనంతరం సారలమ్మ గద్దె వద్దకు చేరుకొని సారెను సమర్పించి మొక్కులు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ ఉదయం 7.30 గంటలకు ముగిశాయి. అనంతరం 8గంటలకు హెలికాప్టర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. సీఎం రేవంత్‌రెడ్డి రెండ్రోజుల పర్యటన ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. ఈ పూజా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, జి. వివేక్, జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, పి. సుదర్శన్‌రెడ్డి, విప్ డాక్టర్ రామచందర్‌నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, నాయిని రాజేందర్‌రెడ్డి, మురళీనాయక్, తెల్లం వెంకట్రావు, కోరెం కనకయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.
సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉదయం 6.30 గంటలకే గద్దెల వద్దకు చేరుకోవడంతో అధికారులు ఎంత హడావుడి చేసినా ప్రాకారం రాతి స్తంభాలకు పూల అలంకరణను సకాలంలో పూర్తి చేయలేకపోయారు. ఒకవైపు సీఎం, మంత్రులు వస్తుండగానే వెనుక వైపు రాతి స్తంభాలకు పూల దండలు కడుతున్న పరిస్థితి కనిపించింది.

## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్

యూఏఈ అధ్యక్షుడికి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రధాని మోదీ భారతీయ సంస్కృతి, నైపుణ్యానికి ప్రతీకగా నిలిచే ప్రత్యేక కానుకలను అందజేశారు. గుజరాతీ కుటుంబాల్లో తరతరాలుగా బంధాలకు కేంద్రంగా ఉండే, చేతితో చెక్కిన అందమైన చెక్క ఉయ్యాల (ఝూలా)ను బహుకరించారు. యూఏఈ 2026ను 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన నేపథ్యంలో ఈ కానుకకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. దీంతో పాటు, కశ్మీర్‌కు చెందిన సుప్రసిద్ధ పష్మీనా శాలువాను తెలంగాణలో తయారైన వెండి పెట్టెలో పెట్టి అందజేశారు."నా సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. బలమైన భారత్-యూఏఈ స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన తెలియజేస్తోంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. యూఏఈ అధ్యక్షుడి తల్లి షేఖా ఫాతిమాకు కూడా పష్మీనా శాలువాతో పాటు, వెండి పెట్టెలో కశ్మీరీ కుంకుమపువ్వును బహూకరించారు.ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన రంగాల్లో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ పర్యటన ద్వారా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించనున్నారు. గత దశాబ్ద కాలంలో యూఏఈ అధ్యక్షుడు భారత్‌లో పర్యటించడం ఇది ఐదోసారి కావడం గమనార్హం.

# ట్రంప్‌తో ఢీ అంటే ఢీ

**(మొదటి పేజీ తరువాయి)**
డోనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను గనుక అమలు చేస్తే అగ్రరాజ్యంపై ప్రతీకార సుంకాలకు సిద్ధం అవుతోన్నాయి. యూఎస్‌పై 93 బిలియన్ పౌండ్ల (108 బిలియన్ డాలర్లు) విలువైన అమెరికా వస్తువులపై టారిఫ్‌లు విధించేందుకు ఈయూ సంప్రదింపులు జరుపుతోంది.
ఇది భారత కరెన్సీలో రూ.10 లక్షల కోట్లకు సమానం కావడం విశేషం. ప్రధానంగా బోయింగ్ విమానాలు, అమెరికా తయారీ కార్లు, బోర్బన్ (వైన్) వంటి పారిశ్రామిక వస్తువులపై భారీగా సుంకాలు వేయాలని ఇయు లక్ష్యంగా చేసుకుంది.అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. అమెరికాపై టారిఫ్‌లతో పాటు అదనపు ఎదురుదాడి చర్యలను కూడా ఈయూ పరిశీలిస్తోంది. అయితే ముందుగా దౌత్యపరమైన పరిష్కారం కోసం ప్రయత్నాలు చేస్తోంది. ట్రంప్‌ను వాణిజ్యంగా ఎదుర్కోవడానికి వీలుగా ఇయులోని 27 దేశాల ప్రతినిధులు ఆదివారం సమావేశమయ్యారు.అమెరికాపై సాధ్యమైనంత వరకు ప్రతీకార చర్యలను తీసుకోవడానికి ఈ వారం చివరలో మరోమారు బ్రస్సెల్స్‌లో ఈయూ నేతలు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇయు కూటమిలోని దేశాలన్నీ డెన్మార్క్ గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా ఐక్యంగా ఉన్నాయని యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోని యో కోస్టా ఆదివారం ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో స్పష్టం చేశారు. "ఏ రకమైన ఒత్తిడి నుంచైనా తమని తాము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం" అని ఆంటోనియో కోస్టా పేర్కొన్నారు.డానిష్ స్వయంప్రతిపత్తి భూభాగ మైన గ్రీన్‌ల్యాండ్‌లో నాటో సైనిక విన్యాసాలను ప్రారంభిస్తామని ఇయులోని ఎనిమిది దేశాలు ప్రకటించడంతో ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రీన్‌లాండ్‌ను అమెరికాకు విక్రయించేలా ఈయూ అంగీకరించాలని లేదంటే ఫిబ్రవరి 1 నుంచి ఎనిమిది యూరోపియన్ దేశాల వస్తువులపై 10 శాతం టారిఫ్ విధిస్తానని, జూన్ నాటికి అది 25 శాతానికి పెరుగుతుందని ట్రంప్ శనివారం మరింత కవ్వింపు ప్రకటనను చేశారు. దీనిని ఇయు మరింత సవాల్‌గా తీసుకుందని తెలుస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 20 జనవరి 2026

# జవాన్ భూమిని కబ్జా చేసిన వైసీపీ నేత.

## బాధితుల అర్జీలను స్వీకరించిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్సీ బీద రవీంద్రయాదవ్.

**ఆంధ్ర ప్రగతి మంగళగిరి జనవరి 19:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల భూమి హక్కులను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలు, అక్రమ కేటాయింపులు, 22ఏ జాబితాలో తప్పుడు చేర్పులు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయి. ఈ అన్యాయాలకు గతంలో జవాన్లు, మత్స్యకారులు, సామాన్య రైతులు బాధితులయ్యారు.

-అనంతపురం జిల్లా, బుక్కరాయసముద్రం మండలం, రెడ్డిపల్లి గ్రామంకి చెందిన సీఆర్పీఎఫ్ జవాన్ బాలారవి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రికి 1983లో ప్రభుత్వం కేటాయించిన సర్వే నెం. 216/2 భూమిని గౌని బొమ్మన్న అక్రమంగా కబ్జా చేశాడని ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇలాంటి అనేక అక్రమ కబ్జాలు జరుగుతున్నాయని, కఠిన చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు.

-గుంటూరు జిల్లా, వట్టిచెరుకూరు మండలం, కొర్నెపాడు గ్రామంకి చెందిన కల్లూరి కోటేశ్వరమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ ..గత వైసీపీ ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో 1.09 సెంట్ల భూమిని రూ.50,14,000కు



కొనుగోలు చేసిందని, డబ్బులు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. ప్రస్తుత వాల్యుయేషన్ ప్రకారం నగదు చెల్లించాలని లేదా భూమిని తిరిగి ఇవ్వాలని కోరారు.

-కడప జిల్లా, ప్రొద్దుటూరు మండలం, చౌదూరు గ్రామంకి చెందిన బి. వెంకట సుబ్బయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పూర్వీకుల నుంచి వచ్చిన సర్వే నెం. 138లోని 7.17 సెంట్ల భూమిని సర్వే నెం. 312గా మార్చి 7 మంది పేర్లపై అక్రమంగా రికార్డు చేశారని ఫిర్యాదు చేశారు. భూమిని తమ కుటుంబానికి తిరిగి కేటాయించాలని కోరారు.

-ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, పలుకూరు గ్రామంకి చెందిన సి.హెచ్. శివనారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ ..తన తండ్రి పేరుపై ఉన్న భూమిని కోటేశ్వరరావు అక్రమంగా కబ్జా చేశాడని ఫిర్యాదు చేశారు.

-నెల్లూరు జిల్లా, దగదర్తి మండలం, నారాయణపురం గ్రామంకి చెందిన ఆవుల సుబ్రమణ్యం గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులకు కేటాయించిన 150 ఎకరాలను వైసీపీ హయాంలో రీసర్వే పేరుతో 85 ఎకరాలను అటవీ భూమిగా, 65 ఎకరాలను రైతుల భూమిగా మార్చారని ఫిర్యాదు చేశారు. మత్స్యకారులకు తిరిగి కేటాయించాలని కోరారు.

-కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం, మేళ్ళమర్రు గ్రామంకి చెందిన ఎల్. శ్రీనివాసరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన తండ్రి లక్ష్మీపురం కోటయ్యకు కేటాయించిన డి పట్టా భూమిని గత ప్రభుత్వం రీసర్వే పేరుతో 22ఏలో చేర్చిందని, 22ఏ నుంచి తొలగించాలని కోరారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు.

## వేమన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 19:** నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఆదేశాలమేరకు ప్రజా కవి, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుఘంధర్ బాబు ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వేమన చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా



జిల్లా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ వేమన తన పద్యాల ద్వారా సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలి, మానవతా విలువలను చాటిచెప్పారని కొనియాడారు. సామాన్యులకు అర్థం చేసుకునేవిధంగా సరళమైన భాషలో గంభీరమైన జీవిత సత్యాలను బోధించిన గొప్ప దార్శనికుడనీ, సమాజంలోని మూఢాచారాలను నిర్మూలనకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తగా వేమన గారని గుర్తుచేశారు. వేమన అందించిన సందేశాలు నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్ .యుగంధర్ బాబుతో పాటు సాయుధ బలగాల డిఎస్పి శ్రీనివాసులు రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ్, ఆర్ఎస్ఐ హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని యోగి వేమన కి నివాళులర్పించారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్.!

## మంత్రి ఎన్ఎండి ఫరూక్. -నంద్యాలలో ఘనంగా నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు.

## పాదయాత్ర, రక్తదాన శిబిరం మరియు అన్నదాన కార్యక్రమాలు.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 18:** తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మరియు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు నంద్యాలలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ పార్టీ శ్రేణులతో కలిసి నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగువారికి ఒక గుర్తింపును, ఆత్మగౌరవాన్ని అందించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాలాంటి సామాన్య మైనార్టీ బిడ్డకు రాజకీయాల్లో గుర్తింపునిచ్చి, మంత్రిని చేసి, ఈ స్థాయిలో నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని. ఆయన పెట్టిన రాజకీయ భిక్ష వల్లే నేడు నేను మీ ముందు ఈ హోదాలో ఉన్నానన్నారు. రూ.2 కే కిలో బియ్యం, పక్కా గృహాలు, జనతా వస్త్రాల వంటి పథకాలతో పేదవాడి ఆకలి తీర్చిన అపర దానకర్ణుడు ఎన్టీఆర్ అని అన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్లని నమ్మి పాలన సాగించిన యుగపురుషుడు అని. ఎన్టీఆర్ కన్న కలలను నిజం చేసే దిశగా నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, లోకేష్ గారు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ ఆశయాలే ఈ ప్రభుత్వానికి దిక్సూచి.“ అని కొనియాడారు. అనంతరం వర్ధంతిని పురస్కరించుకొని నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు. యువత మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం చేశారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న రోగులకు మరియు పేద ప్రజలకు మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. మంత్రి ఫరూక్ స్వయంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించి, పేదలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమాల్లో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, జిల్లెల్ల శ్రీరాములు, మార్కెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్



చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, డాక్టర్ రవికృష్ణ, గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దస్తగిరి, డాక్టర్ బాబాన్, నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి మరియు వార్డు, గ్రామ ఇంచార్జి లు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేమన పద్యాలు నేర్చుకోవడం ద్వారా నైతిక విలువలు అలవడతాయి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 19:** యోగి వేమన రచించిన పద్యాలు సమాజానికి నైతిక బోధనను అందించాయని, చిన్నతనం నుంచే వాటిని అధ్యయనం చేయడం ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సోమవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో యోగి వేమన జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యోగి వేమన పద్యాలు సామాజిక సమానత్వం, మానవతా విలువలు, నిజాయితీ, కష్టపడి జీవించడం వంటి అంశాలను బలంగా ప్రతిపాదిస్తాయని తెలిపారు. మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వేమన పద్యాలు ఇప్పటికీ ప్రాధాన్యతను కోల్పోకుండా సమాజానికి మార్గనిర్దేశం చేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పరంగా అధికారికంగా ఏడాది పొడవునా నిర్వహించాల్సిన జయంతి, వర్ధంతి వేడుకల జాబితాను ముందుగానే సిద్ధం చేసి జిల్లా అధికారులకు పంపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత నెలలో జరిగే జయంతి, వర్ధంతి కార్యక్రమాలపై ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా సమయపాలనతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు ప్రారంభం కానున్న తితిదే ధార్మిక కార్యక్రమాలు.

## డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తి.తి.దే.





**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జనవరి 19:** పవిత్ర మాఘమాసాన్ని పురస్కరించుకొని నందికొట్కూరు పట్టణం, కోటవీధిలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ధార్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి మరియు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు స్థానిక భక్త సమాజంచే భజనలు, ఆదిత్యహృదయం పారాయణం, తెలుగు పండితులు మరియు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చిన్నావుల వేంకట రాజారెడ్డిచే శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విరివిగా పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నాగభూషణ శర్మ, స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళ్ళురి లక్ష్మి, ధార్మిక సంస్థల ప్రతినిధులు అల్వాల బాలయ్య, జి.భాస్కర రెడ్డి, బి. రమణ రెడ్డి, శెట్టి రవీంద్ర ప్రసాద్, బి.సురేశ్, కాంతారెడ్డి, మోహన్ రెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ. శివశంకర రెడ్డి, శ్రీ సుధా విద్యాసంస్థల అధినేత సుధాకర రెడ్డితో పాటు ఆదిత్య హృదయం పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సేవా కార్యక్రమం.!

## లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి సౌజన్యంతో.. చక్రాల కుర్చీలు రెండు పంపిణీ

## దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవలు ప్రశంసనీయం: లయన్స్ వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:** సోమవారం నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తరఫున లయన్స్ జిల్లా 316 జె వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి సౌజన్యంతో చక్రాల కుర్చీలు రెండు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవా కార్యక్రమాలకు ప్రధానంగా లయన్స్ క్లబ్ సభ్యులు, నంద్యాల వైద్యులు,పట్టణ ప్రముఖులు సహకరిస్తున్నారని. గుత్తి పట్టణానికి చెందిన విరూపాక్ష రెడ్డి నంద్యాల దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు సహకరించడం అభినందనీయం అన్నారు. విరూపాక్ష రెడ్డి మాట్లాడుతూ నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, నంద్యాల లయన్స్ క్లబ్ దివ్యాంగులకు గత రెండు దశాబ్దాలకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. తన సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామన్నారు. తాను జూలై నెలలో లయన్స్ జిల్లా గవర్నర్ బాధ్యతలు స్వీకరించాక పదివేల రూపాయల పైగా ఖరీదు చేసే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ టనిరోధక వ్యాక్సిన్ పేద బాలికలకు ఉచితంగా అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ సహకారంతో కర్నూలు, నంద్యాల, కడప, నెల్లూరు, అనంతపురం, సత్యసాయి జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్ ల ద్వారా అందజేసే కార్యక్రమం చేపట్టబోతున్నా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా రెండవ వైస్ గవర్నర్ నెల్లూరు జిల్లా గూడూరు కు చెందిన ఆర్.వి. రావు మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ 55 సంవత్సరాలకు పైగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా ప్రథమ వైస్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి, రెండవ వైస్ గవర్నర్ ఆర్.వి. రావు, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య,లయన్స్ రీజనల్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, గుత్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహబూబ్ బాషా, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు రవి ప్రకాష్, పోసిన సుబ్బారావు,రైల్వే వెంకటేశ్వర్లు,తోట శ్రీనివాస్, రామయ్య,వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య

# రాష్ట్ర కమిటీ నాయకుల ఎన్నిక.





**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 19:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం అహోబిల క్షేత్రంలో బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కమిటీల నాయకులను ఎన్నుకున్నారు. బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర రాజకీయాల వ్యవహారాల కన్వీనర్ రాష్ట్ర అధ్యక్షులు కామేశ్వర ప్రసాద్ యాదవల్లి విశ్వనాథ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు కామేశ్వర ప్రసాద్, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు లయన్ రామరాజు చేతుల మీదుగా నియమక పత్రం



అందుకొని తదనంతరం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణుల సంక్షేమానికి, అభివృద్ధికి తోడ్పడుతానని, ఎల్లవేళలా వారికీ ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. బ్రాహ్మణ సంక్షేమ సమైక్య అభివృద్ధికి తన వంతు గా శక్తివంచ లేకుండా కృషి చేస్తానని, కేంద్ర రాష్ట్ర రాజకీయ ప్రజలతో మాట్లాడి బ్రాహ్మణ సంక్షేమ సమైక్య అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుధీర్, ప్రధాన కార్యదర్శి హరి, ప్రసాద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బ్రాహ్మణ సభ్యులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్ ను గంటల వ్యవధిలో బాధితురాలికి అందజేసిన ఎస్సై రాజారెడ్డి



**ఆంధ్ర ప్రగతి చాగలమర్రి జనవరి 19:**
నంద్యాల జిల్లా, చాగలమర్రి గ్రామానికి చెందిన కానాల ఫరీద ఔ/శీ ఇలియాజ్, బుగ్గ రస్తా వీధిలో నివాసం ఉంటున్న మహిళ ఈ దినం అనగా 19.01.2026 వ తేదీ ఉదయం 09.00 గంటల కాలమప్పుడు చాగలమర్రి లోని తన ఇంటి నుండి నంద్యాలకు వెళుతూ దారిలో తన యొక్క హ్యాండ్ బ్యాగ్ పోగొట్టుకోవడం జరిగింది. సదరు హ్యాండ్ బ్యాగ్ లో రూ 18,000/- లు నగదు, ఒక సాంసంగ్ మొబైల్ ఫోన్, మూడున్నర తులాల సుమారు రూ 1,50,000/- లు విలువ గల ప్లాటినం కడియం కలదు, వెంటనే సదరు మహిళ చాగలమర్రి పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు ఇవ్వడం జరిగింది. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు, ఆళ్లగడ్డ డి.ఎస్.పి కె. ప్రమోద్ మరియు ఆళ్లగడ్డ రూరల్ సిఐ బి.వి. రమణ పర్యవేక్షణలో చాగలమర్రి ఎస్సై ఎం.రాజా రెడ్డి మరియు వారి సిబ్బంది త్వరితగతిన గ్రామంలో విచారించి, సి సి కెమెరాలు తనిఖీ చేసి పోయిన మహిళ హ్యాండ్ బ్యాగ్ ను తిరిగి ఆమెకు ఇవ్వడం జరిగింది. బాధితురాలు తన హ్యాండ్ బ్యాగ్ తనకు త్వరితగతిన కనిపెట్టి ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేయడం జరిగినది.

## జనవరి 30న ఉద్యోగుల సమస్యల పరిష్కార కార్యక్రమం.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 19:**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి ఈ నెల 30వ తేదీన ప్రత్యేక సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో భాగంగా ఉద్యోగ సమస్యల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా జనవరి 30వ తేదీన ఈ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు సంబంధించి జిల్లా స్థాయిలో పరిష్కరించగల సమస్యలను అర్జీ స్వీకరించిన 15 రోజుల్లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలను సంబంధిత ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు సంబంధించిన వార్షిక ఇంక్రిమెంట్లు, స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు, కార్యాలయాల్లో మౌలిక సదుపాయాలు, మహిళా ఉద్యోగుల సమస్యలు తదితర అంశాలపై అర్జీలు స్వీకరించనున్నట్లు కలెక్టర్ వివరించారు. అలాగే ఉద్యోగులపై నమోదైన క్రమశిక్షణారాహిత్య కేసులు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉండడం వల్ల పదోన్నతులు, ఇంక్రిమెంట్లు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని, అటువంటి కేసులకు సంబంధించిన అర్జీలను కూడా ఈ కార్యక్రమంలో పరిశీలించి పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ప్రత్యేక అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# అనాథ విద్యార్థిని భవిష్యత్తుకు భరోసా.

**విద్యా కుసుమానికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం.**

**ఉన్నత విద్యకు లక్ష రూపాయల చెక్కు అందజేత.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 19:**
మట్టిమిద్దె కూలిపోవడం వల్ల అనాథగా మారిన విద్యార్థిని విద్యా కుసుమాన్ని అక్కున చేర్చుకొని, అమ్మాయి ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అందజేశారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ అనంతరం, మట్టిమిద్దె కూలిపోవడంతో కుటుంబాన్ని కోల్పోయిన విద్యార్థిని ఉన్నత విద్య (ఇంటర్మీడియట్) కోసం లక్ష రూపాయల విలువైన చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 25 వేల మంది మట్టిమిద్దెల్లో నివసిస్తున్నారని తెలిపారు. అకాల వర్షాల కారణంగా మట్టిమిద్దెలు కూలిపోయి ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా రెవెన్యూ యంత్రాంగం ద్వారా వారం రోజుల ముందుగానే మట్టిమిద్దె నివాసితులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ అకాల వర్షాల తీవ్రత కారణంగా చాగలమర్రి మండలం చిన్నగొంగలి గ్రామానికి చెందిన ఒక కుటుంబం తీవ్ర విషాదాన్ని ఎదుర్కొందన్నారు. ఆ కుటుంబంలో తల్లిదండ్రులు, ముగ్గురు కుమార్తెలు నివసించేవారని, మట్టిమిద్దె కూలిపోవడంతో భార్యాభర్తలు మరియు ఇద్దరు కుమార్తెలు మృతి చెందారని తెలిపారు. కుటుంబానికి చెందిన తలపురెడ్డి గురులక్ష్మి ప్రసన్న అనే విద్యార్థిని ప్రొద్దుటూరు వసతి గృహంలో పదవ తరగతి చదువుతుండటంతో ప్రాణాలతో బయటపడిందన్నారు. సదరు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.10 లక్షల నష్టపరిహారం మంజూరు చేయడంతో పాటు, ప్రాణాలతో బయటపడిన బాలిక భవిష్యత్తు దృష్ట్యా రూ.2 లక్షలను ఆమె అమ్మమ్మకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం విద్యార్థిని పదవ తరగతి పూర్తి చేసిన నేపథ్యంలో, ఆమె ఇంటర్మీడియట్ విద్య కొనసాగించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలి.

### రీ-ఓపెన్ అయిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలి.

### పీజీఆర్ఎస్ కు 138 మంది అర్జీదారులు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 19:**
ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి, సమయపాలనతో పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రీ-ఓపెన్ అయిన 250 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి వెంటనే క్లియర్ చేయాలని సంబంధిత ఆర్డీవోలు, తహసీల్దారులను ఆదేశించారు. ఇంకా చూసుకోని దరఖాస్తులతో పాటు బియాండ్ ఎస్ఎల్ఏ లో ఉన్న 3017 దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాలన్నారు. వీఐపీ గ్రీవెన్స్‌లను కూడా అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సివిల్ సప్లై, ఏపీఎస్పీడీసీఎల్, ఫారెస్ట్, పంచాయతీ తదితర శాఖల్లో ఉన్న ఆడిట్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే క్లియర్ చేయాలని సూచించారు.

గడివేముల మండలం, బుజనూరు గ్రామానికి చెందిన పి. వెంకటరామిరెడ్డికి సర్వే నెం. 463లో 6.50 ఎకరాలు, సర్వే నెం. 50లో 2.50 ఎకరాల భూమి ఉన్నదని తెలిపారు. సదరు భూమిని జెఎస్‌డబ్ల్యూ సిమెంటు కంపెనీ వారు ఆక్రమించుకుని మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, ఇందుకు సంబంధించి ఎలాంటి పరిహారం లేదా నగదు చెల్లించకుండా తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

పాములపాడు మండలం, వేంపెంట గ్రామానికి చెందిన బోయ రమణయ్య తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

దొర్నిపాడు మండలం, రామచంద్రాపురం గ్రామానికి చెందిన కె. వెంకయ్య తాను వైకల్యంతో బాధపడుతున్నానని పేర్కొంటూ, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరు చేయగలరని అభ్యర్థిస్తూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం138 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. స్వీకరించిన అర్జీలన్నింటిని నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## పోలీస్ “ప్రజా సమస్యల పరిష్కార వేదిక“

# కార్యక్రమానికి 93 ఫిర్యాదులు.

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.**
**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 19:** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 93 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖిగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. 1). 2025 జూన్ నెలలో గిద్దలూరు గ్రామం చెందిన పొంకం.భూషణం అనే వ్యక్తి మా పొలానికి వెళ్లే రాస్తాను గుంత కొట్టి మూసివేశాడు. మేము రాస్తాలో వెళ్లి పొలం దున్ను కోవడానికి వెళ్ళు తుంటే అతని పలుకుబడి వినియోగించి మమ్ములను బెదిరిస్తు ఉన్నాడు.దీని వలన నా పొలం 5 ఎకరములు బీడు పెట్టుకోవలిసి వచ్చిందని కావున పొంకం నాగభూషణం పై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చెయ్యండని కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన మూల.వెంకటేశ్వరరెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).నా భర్త చిన్న యోబు ప్రతిరోజు మద్యం తాగి వచ్చి నన్ను నా పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తూ చిత్రహింసలు పెడుతున్నాడని నాకు న్యాయం చేయండని గోవింద పల్లె గ్రామానికి చెందిన రామలక్ష్మ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. 3).భూమి కొలతలకు ఆటంకం కలిగిస్తూ వారసత్వంగా మాకు రావలసిన బంగారం ,నగదు ఇవ్వకుండా అక్రమంగా అడ్డుకుంటున్న పెద్ద నారాయణరెడ్డి పై చర్యలు తీసుకుని నాకు న్యాయం చేయండని ఈర్నపాడు గ్రామానికి చెందిన హరికుమార్ రెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 4).హైదరాబాదులో ఉద్యోగం ఇప్పిస్తానని హైదరాబాదుకు చెందిన =. సంపత్ కుమార్ రెడ్డి నా వద్ద నుండి 6,60,000/-రూపాయలు డబ్బులు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా నమ్మించి మోసం చేశాడని నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన శ్రీధర్ రావు జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

## పర్యాటక సమాచార లభ్యతతో నంద్యాల జిల్లాకు పర్యాటకుల రాక పెరుగుతుంది.

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 19:**
పర్యాటకులకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులో ఉంచడం ద్వారా పర్యాటకుల సంతృప్తి పెరిగి, నంద్యాల జిల్లాకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీల స్వీకరణ అనంతరం పర్యాటక సమాచార స్టిక్కర్లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా అభివృద్ధి చేసిన బిల్వ స్వర్గం గుహలు, వాల్మీకి గుహలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు, విద్యార్థుల క్షేత్ర పర్యటనల్లో ఈ గుహలను చేర్చాలని, ఉపాధ్యాయుల ద్వారా ఫీల్డ్ విజిట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. ఈ చర్యలతో జిల్లాలో పర్యాటకుల సంఖ్య పెరిగి, జిల్లా స్థూల దేశీయోత్పత్తి వృద్ధికి తోడ్పడుతుందని ఆమె పేర్కొన్నారు. పర్యాటక సమాచారాన్ని ప్రజలకు చేరవేసే దిశగా నంద్యాల జిల్లాలోని అన్ని గ్రామ సచివాలయాలలో పర్యాటక సమాచార స్టిక్కర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక పర్యాటకం, ఈకో టూరిజం, సహజ గుహలు వంటి విభిన్న ఆకర్షణలు కలగలిసిన నంద్యాల జిల్లా పర్యాటకులకు అనుకూలమైన జిల్లాగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తో పాటు, పర్యాటక అభివృద్ధి సంస్థ డివిజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ, టూరిజం అధికారి ఉమాదేవి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, బెలుం గుహల యూనిట్ మేనేజర్ కిషోర్, బిల్వ స్వర్గం యూనిట్ మేనేజర్ మధు మోహన్ రెడ్డి, వాల్మీకి గుహల యూనిట్ మేనేజర్ గిరి పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 20 జనవరి 2026

# వేమన కవి మాత్రమే కాదు..

## సమాజానికి దిశా నిర్దేశం చేసిన మహాతత్వవేత్త.

### రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి షేక్ వహీద్ హుస్సేన్.



**ఆంధ్ర ప్రగతి కదిరి జనవరి 19:**
యోగి వేమన జయంతి సందర్భంగా ఈ సోమవారం నాడు కదిరి నియోజకవర్గంలోని గండ్లపల్లి మండలం కటారు పల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో యోగివేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మంత్రి శ్రీమతి సవిత, ఎంపీ శ్రీ బీకే పార్ధసారథి, కడిరి మాజీ ఎమ్మెల్యే శ్రీ పార్ధ పార్ధసారథి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ వాహీద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి షేక్ వాహీద్ హుస్సేన్ మాట్లాడుతూ.. వేమన కేవలం కవి మాత్రమే కాదని, సమాజానికి దిశానిర్దేశం చేసిన మహా తత్వవేత్త అని అన్నారు. వేమన జయంతిని రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, యువ నాయకులు నారా లోకేష్ కి, అలాగే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.







## శ్రీ యోగి వేమన సేవలు చిరస్మరణీయం.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.

**ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 19:**
జనవరి 19 న యోగి వేమన జయంతి సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో శ్రీ యోగి వేమన జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. వేమన పద్యాలలో ఎక్కువగా లోక నీతులు, సామాజిక చైతన్యంనకు సంబంధించినవి ఉంటాయి. ఈయన సృశించని అంశం లేదు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడు. ఇలాంటి మహానుభావులను స్మరించుకుంటు వారి అడుగుజాడలల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.




## రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 185 అర్జీలు స్వీకరణ.

**అర్జీదారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 19:**
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ, అర్జీదారులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి డీఆర్‌ఓను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్స్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్జీల నమోదు విధానం, అర్జీదారులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కౌంటర్ వద్ద స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేయాలని, విభిన్న ప్రతిభావంతుల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద అవసరమైన సదుపాయాలతో పాటు వీల్‌చైర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కలెక్టరేట్ ఆవరణలో పరిశుభ్రత కోసం డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి చెత్తను వాటిలోనే వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వివిధ కౌంటర్ల వద్ద సరైన లైటింగ్, ఫ్యాన్ సదుపాయాలు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, సాయంత్రం లోపే విద్యుత్ సదుపాయాలు కల్పించాలని కలెక్టరేట్ ఏఓను ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 185 అర్జీలు స్వీకరించగా, అందులో అడంగల్ సవరణకు 43, చుక్కల భూముల క్రమబద్ధీకరణకు 19, అసైన్డ్ మరియు భూ ఆక్రమణకు 21, రెవెన్యూ కోర్టు విచారణలకు 26, సర్వే/రిసర్వే సమస్యలకు 43, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించి 33 దరఖాస్తులు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.





# ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ

## వినతి పత్రాలు అందజేసిన అభిరుచి మధు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:**
ప్రజలకు ప్రభుత్వానికి వారధి బిజెపి జనతా వారధి కార్యక్రమం సందర్భంగా నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో 8 అర్జీలను నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ రాజకుమారి గనియ కు ఇవ్వడం జరిగినది.

1. కృష్ణాపురం గ్రామంలో గట్టిపాక విద్యుత్ ఘాతానికి పూర్తిగా కాలిపోయినది, ఆస్తి నష్టం జరిగి గేదలు కూడా చనిపోవడం జరిగింది. వారికి అర్థ సహాయం చేయమని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడమైనది.
2. యల్లూరు గ్రామంలో యూరియా కొరత లేకుండా రైతులకు న్యాయం చేయాలి. అదేవిధంగా సరైన సమయంలో యూరియాని రైతులకు అందజేయాలి. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వినతిపత్రం ఇవ్వడమైనది.
3. గ్రీన్ కో వారికి పాణ్యం మండలం బోనాల లక్ష్మమ్మ స్థలం 5 ఎకరాలు ఇవ్వడం జరిగింది. అయితే వారికి రావలసిన నష్ట పరిహార నిమిత్తం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
4. నంద్యాల పట్టణంలోని వై ఎస్ ఆర్ నగర్ కాలనీలో సుంకుల పరమేశ్వరి దేవాలయ భూముల ఆక్రమణ జరిగింది. విచారణ జరిపి తగిన న్యాయం చేయమని వినతిపత్రం ఇవ్వడమైనది.
5. వికలంగురాలి పెన్షన్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని కోరుతూ.
6. యల్లూరు గ్రామం లో సంత నిమిత్తం వారికి అన్ని సదుపాయాలు ఏర్పాటు, సంత జరుపుకోవటానికి స్థలం ఏర్పాటుకొరకు,
7. నంద్యాల కూరగాయల మార్కెట్ గతంలో టంగుటూరు ప్రకాశం పంతులు విగ్రహం ఉండేది అదేవిధంగా ఏర్పాటు చేయాలని,
8. యల్లూరు గ్రామం లో చాలా మంది రైతుల పొలాలు ఆన్లైన్లోలేని కారణంగా వారి పొలాలను ఆన్లైన్లో కి ఎక్కించాలని కోరుతూ..

కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడమైనది
ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కశెట్టి చంద్రశేఖర్
జనతా భారతి జిల్లా కన్వీనర్
జిల్లా ఉపాధ్యక్షులు పసపుల రవీంద్రనాథ్
కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరెడ్డి
యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకటేష్
ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీధర్
గోస్పాడు మండల అధ్యక్షులు మధుబాబు
సుదర్శన్ రెడ్డి జనతా వారధి కో కన్వీనర్
నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.













# శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి

## ఆదివారం అమావాస్య రోజున విశేష పూజలు..!

**-బ్రహ్మముహూర్తంలో స్వామివారికి మహా రుద్రాభిషేకం మరియు అఖండ దీపారాధన కార్యక్రమం.**

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం/ ఎస్.కొత్తూరు. జనవరి 18:** పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది నాగరాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.





# మల్లలమ్మ గుడి నిర్మాణానికి విరాళం.

**అందజేసిన 38వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గరాముడు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:** నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామం నందు నూతనంగా నిర్మిస్తున్న మల్లలమ్మ గుడి నిర్మాణానికి నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి, బండి ఆత్మకూరు మండలం యూనిట్ ఇంఛార్జి తాటికొండ బుగ్గరాముడు 5వేలు రూపాయలు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా తాటికొండ బుగ్గరాముడు మాట్లాడుతూ.. సంతజూటూరు గ్రామంలో మల్లలమ్మ గుడి నిర్మాణం చేయడం సంతోషంగా ఉంది అని తెలిపారు. గుడి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి భక్తులకు మరియు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మా గ్రామంలో నిర్మాణంలో ఉన్న మల్లలమ్మ గుడికి విరాళం అందజేసిన తాటికొండ బుగ్గరాముడుకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు వడ్డే నాగేంద్ర, తాటికొండ మహేష్ బాబు,గుడి కమిటీ సభ్యులు రవి,ఎల్లయ్య,లక్ష్మి నరసింహ, పెద్ద దరగయ్య, రమణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకంను యధాతథంగా అమలు చేయాలి

### ఇంటింటికి ఉపాధి కార్యక్రమంలో సిపిఎం నేతలు

అనంతపురం,జనవరి19: ఇంటింటికి ఉపాధి కార్యక్రమంలో భాగంగా సోమవారం అనంతపురం జిల్లా గుత్తి మండలం ఊటకల్లు గ్రామంలో సిపిఎం నేతలు పర్యటించారు. అక్కడి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టం లేకపోతే బతికేదెట్లని అన్నారు. గ్రామీణ పేదలకు పని హక్కుగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, భద్రత లేని జీ రాం జీ పథకం తమకు ఎందుకు ? అని కూలీలు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, జిల్లా కమిటీ సభ్యురాలు నిర్మల, గుత్తి మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ ?. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. పేదల పని హక్కు ను కాలరాసే జీ రాం జీ పథకాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రేమ పేరుతో యువతికి మోసం

### ఎస్ఐకి పదేళ్ల జైలు శిక్ష



గుంటూరు,జనవరి19: గుంటూరు జిల్లా పోలీస్ శాఖను కుదిపేసిన ఘటనలో.. ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన ఎస్సై రవితేజకు కోర్టు కఠిన శిక్ష విధించింది. నగరంపాలెం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సమయంలో యువతితో సన్నిహితంగా ఉంటూ.. ఆమెను మోసం చేసిన కేసులో రవితేజ దోషిగా తేలాడు. ఈ కేసును విచారించిన గుంటూరు 4వ జిల్లా అదనపు న్యాయస్థానం నిందితుడి చేసిన మోసం రుజువు కావడంతో అతడికి 10 సంవత్సరాల జైలు శిక్షను ఖరారు చేసింది. ప్రస్తుతం అమృతలూరు ఎస్సైగా పనిచేస్తున్నాడు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యతలో ఉన్న పోలీస్ అధికారి ఇలా ప్రవర్తించడం అత్యంత దురదృష్టకరమని.. బాధిత యువతికి న్యాయం జరిగిందని, ఇలాంటి ఘటనలకు ఈ తీర్పు గట్టి హెచ్చరిక అంటూ కొందరు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు.

--------------

## ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు చుక్కెదురు

### శిక్ష నిలిపివేత పిటిషన్ తోసిపుచ్చిన ఢిల్లీ కోర్టు



న్యూఢిల్లీ,జనవరి19: ఉన్నావ్ అత్యాచార బాధితురాలి తండ్రి కస్టోడియల్ డెత్ కేసులో దోషిగా తేలి 10 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో పదేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. శిక్షలో ఉపశమనం కల్పించేందుకు సరైన కారణాలు లేవని జస్టిస్ రవీందర్ పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 3కు వాయిదా వేశారు.ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సెంగర్ దోషిగా తేలి జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఇటీవల ఈ శిక్షను నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాదు షరతులపై బెయిల్ కూడా ఇచ్చింది. అయితే.. ఈ తీర్పుపై సీబీఐ అధికారులు, బాధితురాలి తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దాంతో శిక్ష నిలిపివేతపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. కస్టడీ నుంచి విడుదల చేయవద్దని పోలీసుశాఖను ఆదేశించింది.2017లో కుల్దీప్ సింగ్ సెంగర్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డాడు. 2018 ఏప్రిల్‌లో ఆమె తండ్రి పోలీసు కస్టడీలో మృతిచెందాడు. 2019 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అత్యాచారం కేసు, సంబంధిత ఇతర కేసులను ఉత్తరప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. సెంగర్‌కు అత్యాచారం కేసులో జీవిత ఖైదు, బాధితురాలి తండ్రి మృతి కేసులో పదేళ్ల జైలుశిక్ష పడింది.

# స్వర్గధామం స్మశాన వాటికలో మొక్కలు నాటే కార్యక్రమం.

**500 పూల మొక్కలు నాటిన నిర్వాహకులు.నంద్యాల నవ నిర్మాణ సమితి, ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో..**

**మొత్తం 6 వేల మొక్కలతో నందన వనంలా మారుతున్న స్వర్గధామం: నిర్వాహకులు డాక్టర్ మధుసూదన రావు.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:**

నంద్యాలలో స్థానిక పివి నగర్ సమీపంలో ఉన్న స్వర్గ ధామం స్మశానవాటికలో ఆదివారం నంద్యాల నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ సహకారంతో పూల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ ఈరోజు 500 పూల మొక్కలు నాటుతున్నామని దీనితో మొత్తం 6 వేల పూల మొక్కలతో స్వర్గధామం స్మశాన వాటికను నందనవనంలా మారుస్తున్నామని అన్నారు. నంద్యాల చుట్టుపక్కల 15 కిలోమీటర్ల వరకు స్వర్గధామం సేవలు అందిస్తున్నామని, వైకుంఠ రథాలు, ఫ్రీజర్ బాక్సులు, స్మశాన వాటికలో అంత్యక్రియల కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామని అన్నారు. పి.వి.నగర్ వాసులకు మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేత రెండుసార్లు స్వచ్ఛభారత్ అవార్డులు స్వర్గధామం స్మశాన వాటిక కు రావడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ సమితి నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు, గెలివి రామకృష్ణ, శేషబాబు, కశెట్టి కృష్ణమూర్తి, రావినూతల దుర్గాప్రసాద్, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ సుధాకర్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ దిలీప్, దేవరశెట్టి శ్రీనివాసులు,వసుంధరా దేవి తదితరులు పాల్గొన్నారు.

# 91 లక్షల పత్తి విత్తనాలు సీజ్ చేసిన నంద్యాల వ్యవసాయ అధికారులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 19:**

నంద్యాల పట్టణంలో 91 లక్షల పత్తి విత్తనాలు అధికారులు సీజ్ చేశారు. నంద్యాల మండలము లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ , వ్యవసాయ శాఖ ల ఆధ్వర్యంలో ప్రత్తి విత్తనశుద్ధి కేంద్రాల పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విజిలెన్స్ వ్యవసాయ అధికారి విశ్వనాథ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి.పవన్ కిషోర్ , సబ్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్ మండల వ్యవసాయ అధికారి, నంద్యాల ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నంద్యాల లోని భవ్య సీడ్స్, శ్రావణలక్ష్మి సీడ్స్ , ఆంధ్రా కాటన్ విత్తన శుద్ధి కేంద్రాలను తనిఖీలు చేయడం జరిగినది. ఈ తనిఖీల్లో సరైన అనుమతి పత్రాలు లేనందున ఆద్య సీడ్స్ కంపెనీ కి సంబంధించిన 142 క్వింటాళ్ల , సుమారు 91 లక్షల పత్తి విత్తనాలను సీజ్ చేసి 6ఏ



కేసు నమోదు చేయడం జరిగినది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నంద్యాలలోని విత్తన శుద్ధి కేంద్రాలు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన పత్తి విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని, లేనిచో విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

# పాలకులకు అవినీతిమరకలు?

**జనవరి 19 ఆంధ్ర ప్రగతి**
ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పుకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బిఆర్ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పులు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఎపిలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబడింది. ఇప్పుడు చేసిన అప్పులను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పులు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బిఆర్ఎస్ ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు



అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బిఆర్ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుందామని అనుకున్నా..దందాల బాగోతం మంత్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరివీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపుతోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురదచల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోపణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాలయాల భేములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటల తో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉండవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వుకునే సంస్కృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గులేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుంటారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్తితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గగని కోసం ఇద్దరు మంత్రులు కొట్లాడుకుం టున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారని చివరకు తేలింది. లాభదాయకమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీంతో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తము చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ధి పక్కకు పోయి, అప్పుల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.

## భయపెడతున్న వెండి ధరలు

### రోజురోజుకూ గరిష్ట ధరలు నమోదు

ముంబై,**జనవరి 19 ఆంధ్ర ప్రగతి**




వెండి ధరలు దూసుకెళుతున్నాయి. పెట్టుబడిదారుల ఆసక్తిని ఆకర్షిస్తూ ఈ తెల్లని లోహం సరికొత్త రికార్డులను తాకుతోంది. ఈ జనవరి నెలలోనే ఇప్పటివరకు 22 శాతం మేర వెండి ధర పెరిగింది. ప్రధాన పెట్టుబడి సాధనాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 3 లక్షల మైలురాయికి అత్యంత చేరువలో ఉంది. గత శుక్రవారం ఎంసీఎక్స్‌లో కిలో వెండి ధర రూ. 2,87,762 వద్ద ముగిసింది. గత ఏడాది ఏప్రిల్ లో రూ. 95,917గా ఉన్న ధర, అప్పటి నుంచి దాదాపు 200 శాతం పెరగడం గమనార్హం. సాధారణంగా మల్టీబ్యాగర్ స్టాక్స్ లో కనిపించే ఈ తరహా రాబడి, కమోడిటీలో నమోదు కావడం విశేషం. గత వారమే కిలో వెండి రూ. 2,92,960 వద్ద సరికొత్త రికార్డును సృష్టించింది. తాజాగా వెండి ధరలు కిలోకు మూడు లక్షల మార్క్ దాటి 3.18 లక్షల వద్ద కొనసాగుతోంది. రోజురోజుకూ వేలల్లో ధరలు పెరగడం చూస్తున్నాం. వెండి ధరకు ఇంతటి డిమాండ్ రావడానికి పలు అంతర్జాతీయ అంశాలు దోహదం చేస్తున్నాయి. గత మూడేళ్లుగా పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేసిన ప్రపంచ కేంద్ర బ్యాంకులు, ఇప్పుడు తమ నిల్వల్లోకి వెండిని కూడా చేర్చుకుంటున్నట్లు వస్తున్న నివేదికలు ధరలకు మరింత ఊతమిస్తున్నాయి. దీనికి తోడు, మార్కెట్లో భౌతిక వెండి నిల్వలు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు మరో కారణంగా నిలుస్తోంది. నిజానికి, 2025 ప్రారంభంలో వెండిపై పెట్టుబడిదారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. గత ఏడాది చివరి నాటికి వెండి ధర రూ. 1,10,000 చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా, ఆ మార్కును చాలా ముందే దాటేసింది. ఆ తర్వాత కూడా ఆగకుండా రూ.2,54,000 స్థాయిని తాకి, అంచనాలను తలకిందులు చేసింది. ప్రస్తుత ముగింపు ధర ప్రకారం చూస్తే ? రూ. 3 లక్షల మైలురాయిని దాటడానికి వెండికి కేవలం 4.2 శాతం పెరుగుదల మాత్రమే అవసరం. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల దఅష్టి ఇప్పుడు పూర్తిగా వెండిపైనే కేంద్రీకృతమై ఉంది.

## 23న మాఘ శుద్ధ పంచమి

### ఇంద్రకీలాద్రిపై ప్రత్యేక ఏర్పాట్లు

### సరస్వతీ రూపంలో దర్శనమివ్వనున్న అమ్మవారు



విజయవాడ,**జనవరి 19 ఆంధ్ర ప్రగతి** మాఘమాసం సందర్భంగా ఈ నెల 23న మాఘ శుద్ధ పంచమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ రోజు భక్తులకు శ్రీ దుర్గమ్మవారు సరస్వతీ దేవి రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. దీంతో ప్రధాన ఆలయంలో అమ్మవారి మూల స్వరూపానికి ప్రత్యేక అలంకరణతో పాటు, మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇక.. ఆరో అంతస్తులో దాదాపు 500 మంది విద్యార్థులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే.. యాగశాలలో శ్రీ సరస్వతీ హోమం సహా పలు వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శ్రీ పంచమి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు సరస్వతీ దేవి రూపంలో అమ్మవారిని విద్యార్థులు ఉచిత దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం విద్యార్థులకు పెన్ను, శక్తి కంకణం, అమ్మవారి ఫొటోతో పాటు 40 గ్రాముల లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేస్తామని దేవస్థానం ఉన్నతాధికారులు వెల్లడించారు. శుక్రవారం వచ్చే ఈ వసంత పంచమి రోజున.. స్కూల్ యూనిఫామ్ ధరించి, గుర్తింపు కార్డుతో వచ్చే విద్యార్థులకే ఉచిత దర్శనానికి అనుమతిస్తామని ఆలయ అధికారులు వివరించారు. దీంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. శ్రీ పంచమి వేళ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రముఖ దేవాలయాల్లో అమ్మవారు సరస్వతీ రూపంలో దర్శనమివ్వనున్నారు. ఇక బాసర(నిర్మల్ జిల్లా), వర్గల్(సిద్ధిపేట జిల్లా) దేవాలయాలకు సైతం భక్తులు పోటెత్తనున్నారు. మరోవైపు.. నేటి నుంచి అంటే సోమవారం నుంచి శ్యామలా నవరాత్రులు ప్రారంభమయ్యాయి.

## పిపిపి విధానంతో
## వైద్యసేవలు మరింత ఖరీదు

### కూటమి ప్రభుత్వ తీరుపై సర్వత్రా ఆందోళన - కేంద్రం ఒత్తిడితో టిడిపి అడుగులు వేస్తోందంటున్న లెఫ్ట్

అమరావతి,**జనవరి 19 ఆంధ్ర ప్రగతి** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణళి పేదలకు పెద్ద దెబ్బని ఓవైపు లెఫ్ట పార్టీలు, మరోవైపు వైకాపాలు గగ్గోలు పెడుతుండగా వాటిని అధికార కూటమి తిరస్కరిస్తోంది. దీనిప ఐ పరస్పర విమర్శలతో ప్రజలను ఏమారుస్తున్నారు తప్ప అసలు విషయం బోధపడడం లేదు. పిపిసి విధానంలో ముఖ్యమైన సేవలన్నీ ప్రైవేటుపరం అయితే ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేసినట్లు అవుతుందన్నది ప్రధాన ఆరోపణ. అలాంటిదేమీ లేదని కూటమి చెబుతోంది. ప్రభుత్వ అజమాయిషీలో ఆస్పత్రులు ఉన్నా,సర్కారీ సేవలు అందుబాటులో ఉన్నప్పుడే కార్పొరేట్ల దోపిడీకి రోగులు ఆస్తులు అమ్ముకుంటున్నారు. ఆరోగ్యశ్రీ వంటివి ఉన్నా లేనట్లే. కరోనాలో వైద్యం కార్పొరేటీకరణ వలన ప్రజలు ఆరోగ్య సేవలందక పడ్డ దయనీయ దృశ్యాలను చూశాం. కేంద్రం ఆదేశాల మేరకు అన్ని సేవలకు పిపిపి అంటే పరిస్థితి ఇంకెంత దారుణంగా ఉంటుందో ఊహకందదని లెఫ్ట్ నేతలు ఆరోపిస్తున్నారు.





నయా ఉదార విధానాల యుగంలో ప్రపంచంలోని పాలకులు ఉచ్చరిస్తున్న తారకమంత్రం పిపిపి అని అన్నారు.. ప్రభుత్వాలు సామాజిక, ప్రజారోగ్యం, సంక్షేమం, మౌలిక వసతులకు నిధులు ఖర్చు చేయలేని పరిస్తితిని తెచ్చిపెడుతున్నాయని వారి అప్రధాన ఆరోపణ. వాటన్నింటినీ ప్రైవేట్‌కు అప్పగిస్తాయి. భారీగా పెట్టుబడులు పెట్టిన సంస్థలు తమ లాభాల వేటలో ప్రభుత్వ అండదండలతో ప్రజలను జలగల్లా పీలుస్తాయిన ఆందోళన చెందుతున్నారు. పీలుస్తాయి. పిపిపి విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పుడు ముందుకు వెళుతోంది. రాష్ట్రానికి కొత్తగా మంజూరైన వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు టిడిపి కూటమి ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తున్న సమయంలోనే, ప్రజల అవసరాలకు తగ్గట్టు వైద్య సేవలను విస్తృతం కావించడానికి ప్రభుత్వం వద్ద తగినన్ని ఆర్థిక వనరుల్లేవు. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్యం,
దంత వైద్యం, రేడియాలజీ సేవలు, కేన్సర్ డే కేర్ సెంటర్ల వంటి వాటికి పిపిపి పద్ధతిని వర్తింపజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని అంటున్నారు. న్యూక్లియర్ మెడిసిన్ సేవల కాంట్రాక్టును 5, 10 ఏళ్లకు ఇవ్వాలంది. చెల్లింపులకూ మార్గదర్శనం చేసింది. ఒక్కో స్కాన్ లెక్కన రెవెన్యూ షేరింగ్, లేదంటే నెల నెలా ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలంది. దీంతో ప్రభుత్వం ప్రజలకు కల్పించాల్సిన వైద్య సేవలు ప్రైవేట్ చేతిల్లోకి వెళతాయి. తొలుత కొంత వరకు ప్రభుత్వం చెల్లింపులు చేసి ఆపై చేతులెత్తేస్తుంది. రోగులందరికీ సేవలు అందవు. చివరికి పేదలు ప్రతి సర్వీస్‌కు ఛార్జీలు భరించాలి. ఇది కచ్చితంగా ప్రభుత్వం ప్రజారోగ్య బాధ్యత నుంచి తప్పించుకోవడమే అవుతుందని లెఫ్ట నేతలు వాదిస్తున్నారు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజి ఉండాలని నీతి ఆయోగ్ పేర్కొనగా, ఆ మేరకు ఎ.పి.కి 17 మెడికల్ కాలేజీలు వస్తే, వాటిలో పదింటిని పూర్తిగా సర్కారీ కాకుండా పిపిపిలో నెలకొల్పుతోంది. అందుకు వ్యతిరేకంగా వామపక్షాలు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, యువత, విద్యార్థి, సామాజిక కార్యకర్తల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. పిపిపి వలన వైద్య విద్య మరింత ఖరీదవుతుందని, రిజర్వేషన్లు, సామాజిక న్యాయం దెబ్బతింటాయని, పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారనే భయాలు అలముకున్నాయి. కళాశాలలకు అనుబంధంగా నడిచే ఆస్పత్రుల్లో వైద్య సేవలకు అధిక మొత్తంలో రోగుల నుంచి ఫీజులు వసూలు చేస్తారన్న ఆందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వమేమో పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదని బుకాయిస్తోంది. కాలేజీలలో సీట్లను వేలం వేసి అమ్ముకునేందుకు అవకాశం ఇస్తున్నప్పుడు ఇది ప్రైవేటు కాకుండా ప్రభుత్వరంగం ఎలా అవుతుందో అర్థంకాదు. కేంద్రం ప్రతిపాదించిన పిపిపి ప్రాజెక్టులలో మనవే 30 శాతమని చెప్పడం రాష్ట్రంలో పాలక, ప్రధాన ప్రతిపక్షం కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలను సంపూర్ణంగా బలపరుస్తున్నందున పిపిపి విధానాల అమలుకు రాష్ట్రం ప్రయోగశాలగా మారనుందని వామపక్ష పార్టీల ఆరోపణగా ఉంది.

## దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

### ధ్వజారోహణంతో ప్రారంభం

కడప,**జనవరి 19 ఆంధ్ర ప్రగతి** కడప జిల్లా, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఉదయం ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు, గరుడ ధ్వజపటాన్ని ఆలయ ప్రదక్షిణగా తీసుకొచ్చారు. సకలదేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం 10.00 గం.ల నుండి 10.30 గం.ల మధ్య తిరుచ్చి ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. ఇందులో గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభంపైకి అధిష్టింపచేశారు. కాగా, రాత్రి చందప్రభ వాహనంపై స్వామి వారు విహరించనున్నారు. దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం అతి పురాతనమైనది. కృష్ణాచార్యులు ఇచ్చట శ్రీ వేంకటేశ్వరుని ప్రతిష్టించినట్లు ప్రతీతి. తిరుమల వరాహ క్షేత్రమైతే దేవుని కడప హనుమత్



క్షేత్రం. ఇక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వెనుక భాగమున ఆంజనేయ స్వామి విగ్రహం ఉంది. శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు ప్రత్యక్షంగా సేవించి, స్వామివారిని కడప రాయుడని, వేంకటాద్రి కడప రాయుడని పేర్కొన్నారు. పూర్వం తిరుపతికి వెళ్లే యాత్రికులకు మార్గమిదే. దేవుని కడపలో వెలసియున్న శ్రీ స్వామివారి దర్శనాంతరమే తిరుమలేశుని దర్శించడం సాంప్రదాయంగా వస్తోంది. ఈ ఆలయంలో రాజగోపురం, తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ గోపురం ఒకే కాలంలో నిర్మించినట్లు శాసనం ద్వారా తెలుస్తోంది. స్వామివారి రథోత్సవం, రథసప్తమి రోజున కన్నుల పండవగా నిర్వహిస్తారు. రథసప్తమిరోజున భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శిస్తారు. కాగా, జనవరి 24వ తేదీ ఉదయం 10.30 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం జరుగనుంది. రూ.300/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. జనవరి 28న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది.వాహన సేవలలో భాగంగా శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి వారు ఉదయం 09.00 గం.ల నుండి 10.00 గం.ల వరకు రాత్రి 08.00 గం.ల నుండి 09.00 గం.ల వరకు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజు వాహనసేవల ముందు కోలాటాలు, హరికథ, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల

దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార' . ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.


## వరుణ్‌తేజ్ మూవీ
# 'కొరియన్ కనకరాజు'

అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ-ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ ? తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజికల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.



## ఎక్కువ పారితోషికం
# వార్తల్లో నిజంలేదు

పబ్లిక్ లైఫ్ లో ఉండే తారలపై రూమర్లు తప్పవని నటి రష్మిక మందన్న చెప్పారు. కొన్ని రూమర్లు ఎంతగానో బాధిస్తాయని తెలిపారు. అయితే, రూమర్లు సృష్టించే వారు కేవలం వ్యూస్ తో వచ్చే డబ్బు కోసమే ఆ పని చేస్తారని రష్మిక అన్నారు. ఓ చిట్ చాట్ లో అభిమానుల ప్రశ్నలకు జవాబులిస్తూ రష్మిక పలు ఆసక్తికర విశేషాలను పంచుకున్నారు. "మీడియాలో, సోషల్ మీడియాలో వ్యూస్ కోసం కొంతమంది రూమార్లు సృష్టిస్తుంటారు.. నిజం చెప్పాలంటే ఆ వార్తలు కూడా ఎంతోమందిని పోషిస్తున్నాయి. అందుకే బతకనీ లెమ్మని వదిలేస్తా" అంటూ రష్మిక ఓ అభిమానికి జవాబిచ్చారు.2016 నుంచి ఇప్పటివరకూ ఒకేలా పనిచేస్తున్నానని రష్మిక చెప్పారు. అన్ని భాషల్లో, అన్ని రకాల చిత్రాల్లోనూ నటించాలనేది తన కోరిక అని చెప్పుకొచ్చారు. భాషాపరమైన హద్దులు పెట్టుకోకుండా సినిమాలను ఎంచుకుంటున్నట్లు తెలిపారు. ఒక హీరోయిన్ గా ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే తన పని అని, అందరికీ నచ్చేలా వైవిధ్యమైన చిత్రాలు చేయడానికి ప్రయత్నిస్తుంటానని వివరించారు.ఇండస్ట్రీలో ఉన్నవారికి నెగెటివిటీ అనేది కామన్ అని రష్మిక చెప్పారు. నటులు అందరి పైనా ఎప్పుడూ ఏవేవో వార్తలు వస్తూనే ఉంటాయన్నారు. అయితే, ఏదో ఒకరోజు ప్రజలకు నిజం తెలుస్తుందనే ఉద్దేశంతోనే వాటిపై స్పందించడం లేదని వివరించారు. జీవితంలో జరిగిన ప్రతి విషయం నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటూ ముందుకుసాగుతున్నానని తెలిపారు.ఇండస్ట్రీలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి అంటూ తనపై వచ్చిన రూమర్లపై రష్మిక స్పందించారు. అది నిజమైతే బాగుండని తాను కూడా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. తాను హీరోయిన్ గా నటించే సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమేనని చెప్పారు. ఇండస్ట్రీలోని ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను హీరోయిన్ కాకున్నా సరే వారి సినిమాల్లో ఐటెం సాంగ్ లు చేయడానికి సిద్ధమని రష్మిక తెలిపారు. అయితే, ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం రష్మిక వెల్లడించలేదు.




# 100 కోట్ల క్లబ్‌లో 'అనగనగా ఒక రాజు'

యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'అనగనగా ఒక రాజు' చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టించింది. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న విడుదలైన ఈ సినిమా, కంటెంట్ ఉన్న చిత్రాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారని మరోసారి రుజువు చేసింది. స్టార్‌డమ్ కంటే కథకే ప్రాధాన్యత ఇచ్చే నవీన్, ఈ చిత్రంతో తన మార్కెట్‌ను అగ్రస్థాయికి తీసుకెళ్లారు.

తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లిన ఈ చిత్రం వసూళ్లలోనూ అదే జోరు చూపించింది. మొదటి రోజే రూ. 22 కోట్ల గ్రాస్ సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. కేవలం మూడు రోజుల్లో రూ. 61.1 కోట్లు రాబట్టిన ఈ సినిమా, ఐదు రోజులు పూర్తయ్యేసరికి రూ. 100.2 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్టు నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధికారికంగా ప్రకటించింది. పెద్ద సినిమాల పోటీ మధ్యలోనూ నవీన్ సినిమా ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం విశేషం.

క్లీన్ కామెడీ, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే భావోద్వేగాలతో దర్శకుడు మారి ఈ చిత్రాన్ని తెరకెక్కించిన తీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా నవీన్ పోలిశెట్టి తనదైన కామెడీ టైమింగ్, డైలాగ్ డెలివరీతో సినిమాకు ప్రాణం పోశారని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. 'ఇదే అసలైన పండగ సినిమా' అంటూ ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ల నుంచి బయటకు వస్తుండటం ఈ సినిమా విజయానికి నిదర్శనంగా నిలుస్తోంది.



# అందరినీ ప్రేమించే తత్వం భారత్ సొంతం

## ఏఆర్ రహమాన్ వ్యాఖ్యలను విభేదించిన తస్లీమా నస్రీన్



తాను ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని, మారిన అధికార సమీకరణాలు కూడా అందుకు ఓ కారణం కావొచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలను బాలీవుడ్ ప్రముఖులతో సహా అందరూ ఖండిస్తున్నారు. తాజాగా సంచలన రచయిత తస్లీమా నస్రీన్ కూడా స్పందించారు. ఆమె తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు.

ఏఆర్ రెహ్మాన్ మనోవేదనను ఆమె తప్పుపట్టారు. రెహ్మాన్ ముస్లిం వ్యక్తే అని, భారత్‌లో ఆయన ఓ ఫేమస్ వ్యక్తి అని, ఇతర ఆర్టిస్టులకన్నా ఆయన సంపాదన ఎక్కువే అని, బహుశా సంపన్న సంగీత దర్శకుడు అయి ఉంటారని, కానీ ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు రావడం లేదని రెహ్మాన్ ఫిర్యాదు చేస్తున్నారని ఆమె చెప్పారు. బాలీవుడ్‌లో షారూక్ బాద్‌షా అని, సల్మాన్, ఆమిర్, జావిద్ అక్తర్, షబానా అజ్మీ అందరూ సూపర్ స్టార్లే అని ఆమె తెలిపారు. సంపన్నులు, ఫేమస్ వ్యక్తులకు ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉండవని, ప్రాంతం ఏదైనా, కులం ఏదైనా, వర్గం ఏదైనా సమస్య ఉండదని తస్లీమా అన్నారు. కానీ నాలాంటి పేదలకు సమస్యలు ఉంటాయన్నారు.తాను హేతువాదినని, ఎక్కడకు వెళ్లినా సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. కానీ ఏఆర్ రెహ్మాన్‌ను హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు, హేతువాదులు విశ్వసిస్తారని, ఆయన మీద జాలిపడే సందర్భం కాదు అన్నట్లు తస్లీమా నస్రీన్ అన్నారు.